అపర మేధావి అంబేద్కర్ : మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

తుంగతుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

తుంగతుర్తి, డిసెంబర్ 6 : ప్రపంచ అపర మేధావి అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వల్లనే తాను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అయ్యానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని రాములు గౌడ్, గోపగాని శ్రీను, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శ్యాంసుందర్, ఆకారపు భాస్కర్, బొంకూరి మధు, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేశ్, బొంకూరి మల్లేశ్, శేఖర్, అంజయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

మోహన్ నాయక్ కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఒంటెద్దు నర్సింహారెడ్డి, నాయకులు

- బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నరసింహారెడ్డి

మఠంపల్లి, డిసెంబర్ 6: ప్రజాపాలన అందిస్తారనే నమ్మకంతో కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలకు రాక్షస పాలన ఎలా ఉంటుందో చూపిస్తున్నారని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. మఠంపల్లి మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయగా, ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఒంటెద్దు నర్సింహారెడ్డి శుక్రవారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. సంబంధం లేని వాటర్ ట్యాంక్ విషయంలో శ్రీనివాస్‌రెడ్డిని అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాగా, మండలంలోని భీమ్లాతండాలో జరిగిన బానోతు పాచ్యనాయక్ హత్య కాంగ్రెస్ పార్టీ చేసిన హత్యగానే భావించాలన్నారు. హత్య చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. అంతకుముందు మఠంపల్లి ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని బక్కలచ్చితండాలో పార్టీ కార్యకర్త బాణోతు మోహన్‌నాయక్ ఇటీవల మరణించడంతో పార్టీ సభ్యత్వ బీమా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. చౌటపల్లి గ్రామంలో పార్టీ నాయకుడు పేరం కొండలు తండ్రి ఇటీవల మృతిచెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ జడ్పీటీసీలు బాణోతు జగన్‌నాయక్, కొప్పుల సైదిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు కుందూరు వెంకటరెడ్డి, నాగునాయక్, పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ జక్కుల నాగేశ్వరరావు, డా.కేఎల్ఎన్ రెడ్డి, బాలాజీనాయక్, మాజీ సర్పంచ్‌లు కోలాహలం లక్ష్మీనరసింహరాజు, దాసరి వెంకటరమణ, బాబునాయక్, కొండేటి సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కొమ్ము అరుణ సైదులు, పిండిప్రోలు రామచంద్రయ్య, పల్లె మట్టయ్య, నందిపాటి సోమయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెజిటెడ్ ఉద్యోగం సాధించిన గిరిజన యువతి

- గతంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

శాంతి

నేరేడుచర్ల, డిసెంబర్ 6: చదువుకు పేదరికం అడ్డుకాదని, కష్టపడి చదివితే ఉద్యోగాలు సాధించొచ్చని నిరూపించింది ఓ మారుమూల తండాకు చెందిన యువతి. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తోంది. నేరేడుచర్ల మండలం పులగంబండ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని జగనాతండాకు చెందిన అంగోతు రవీందర్ నాయక్, అంబాలి దంపతులు కుమార్తె శాంతి చిన్నతనం నుంచే బాగా చదివేది. 5వ తరగతి వరకు నేరేడుచర్లలోని క్రాంతి స్కూల్‌లో విద్యనభ్యసించిన శాంతి, ఆ తర్వాత తుంగతుర్తి గురుకుల పాఠశాలలో చదివింది. తర్వాత ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడంతో కష్టపడి చదివి నాలుగు ఉద్యోగాలు సాధించింది. గతంలో గురుకుల జేఎల్ ఫలితాల్లో స్టేట్ 26వ ర్యాంకు, పీజీటీలో 30వ ర్యాంకుతో పాటు టీజీటీ కూడా సాధించింది. ప్రస్తుతం మల్లేపల్లి బీసీ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తోంది. కాగా, గత రెండు రోజుల క్రితం టీజీపీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో మల్టీజోన్ జనరల్‌లో జూనియర్ లెక్చరర్ (గెజిటెడ్) ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు.

కోదాడలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

- డీఈఓ అశోక్‌కుమార్

కోదాడ టౌన్, డిసెంబర్ 6: కోదాడలోని కేసీఆర్ విద్యానిలయంలో ఈ నెల 19,20వ తేదీల్లో సూర్యాపేట జిల్లా సైన్స్ ఫెయిర్ (వైజ్ఞానిక ప్రదర్శన) నిర్వహిస్తున్నట్లు డీఈవో అశోక్‌కుమార్ తెలిపారు. స్థానిక సీసీఆర్ విద్యానిలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా సైన్స్ ఫెయిర్ నిర్వహణ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంఈఓ సలీంషరీఫ్, జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'విత్తన శుద్ధితో రైతులకు మేలు'

గరిడేపల్లి, డిసెంబర్ 6: వరి సాగులో విత్తన శుద్ధితో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్ తెలిపారు. గడ్డిపల్లి కేవీకే ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన మల్లారెడ్డి అగ్రికల్చర్ కళాశాల విద్యార్థినులు మర్రికుంట గ్రామంలో శుక్రవారం రైతులకు జీవ శిలీంధ్ర నాశని ట్రైకోడెర్మా విరిడి వాడకం వలన కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ మాట్లాడారు.

పెన్‌పహాడ్: గడ్డిపల్లి కేవీకే ఆధ్వర్యంలో మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు స్థానిక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు మట్టి ప్రాముఖ్యతను, మట్టిని సంరక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. ఎంఈఓ నకిరెకంటి రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయినవి
కొమ్మగాని లింగస్వామి, S/o. నర్సింహ్మ, గ్రా॥ టి.వెల్లెంల, మం॥చిట్యాల, (జి) నల్లగొండ, నాకు చిట్యాల గ్రా॥, మం॥ సర్వే నెం.331 & 332 ప్లాట్ నెం.22లో 250.55 చ॥గ॥ లకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.8978/2008, టి.వెల్లెంల నుండి చిట్యాల ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు
సంప్ర॥9948354234

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

బాబా సాహెబ్‌కు ఘన నివాళి

జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

భారతరత్న, బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొని పూల మాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగం రచించి, దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

నల్లగొండ మర్రిగూడ బైపాస్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

నల్లగొండ రూరల్, డిసెంబర్ 6 : అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని, ఆయన ఆదర్శాలతో నేటి యువత స్ఫూర్తి పొందాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ మర్రిగూడ బైపాస్‌లో బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ అధ్వర్యంలో, డీఈఓ కార్యాలయం ఎదుట గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, మైనం శ్రీనివాస్, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడ బోనగిరి దేవేందర్, ఐతగోని యాదయ్య, జమాల్ ఖాద్రి, రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి, లక్ష్మయ్య, రమేశ్, యాదయ్య, మాతంగి అమర్, యాదగిరి, యుగంధర్‌రెడ్డి, బడుపుల శంకర్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, కట్ట శ్రీను, సందీప్‌రెడ్డి, వెంకన్న, బీపంగి యాదయ్య, కిరణ్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయం : ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, నడికుడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీలు రాచకొండ వెంకన్న, కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు నోముల కేశవరాజు, పేర్ల కృష్ణకాంత్, ఏదుళ్ల వెంకటరమణ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని అంబేద్కర్ చిత్రపటానికి, సాగర్ రోడ్డులోని విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, స్కైలాబ్‌నాయక్, కొమ్ము శ్రీనివాస్, పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, బెజ్జం సాయి, ఉబ్బెపల్లి కాశయ్య, శ్రవణ్, వస్కుల మట్టయ్య, రెమడాల పరుశురాములు, దైద సత్యం పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మందుల సామేల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాసీల్దార్ యాదగిరి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, చింత ధనుంజయ్య, సునీల్, నిమ్మల మధు, బండారు శంకర్ ఉన్నారు.

మాల్ : చింతపల్లి మండల కేంద్రం ఎక్స్‌రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, అంగిరేకుల నాగభూషణం, ముచ్చర్ల యాదగిరి, వెంకటయ్యాగౌడ్, రియాజ్ పాషా, రవి, కాసారపు శ్రీనివాసు, నర్సింహ, రాములుతో పలువురు నాయకులు పాల్గొన్నారు.

నిడమనూరు : మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగులు జంగాల వెంకటరాములు, రువ్వ అనంతరాములు, నాగార్జున సాగర్ నియోజకవర్గ కన్వీనర్ లకుమాల లింగయ్య, మండల అధ్యక్షుడు చింతమల్ల వెంకన్న, మోటమర్రి సురేందర్, మద్దెల మల్లయ్య, సురేశ్ తదితరులున్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ముదిగొండ రమేశ్ మాదిగ, ఎమ్మెస్పీ అధ్యక్షుడు మైలారపు రాజు మాదిగ, నాయకులు దామెర సత్తయ్య, పోలె వెంకటేశ్, ఊరిపక్క జానీ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి, నాయకులు

మునుగోడు : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నాయకులు గోలిమారయ్య, ముచ్చపోతుల శ్రీనువాస్, పెరుమాళ్ల ప్రమోద్‌కుమార్, ఇండ్ల నాగరాజు, రెడ్డి మల్ల యాదగిరి, జంగిలి నాగరాజు, చేపూరి వెంకటనరసయ్య, చలీచీమల యాదయ్య, బొల్లు సైదులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని మునుకుంట్ల, పామనుగుండ్ల, చెర్వుఅన్నారం, అయిటిపాముల, కట్టంగూర్‌లో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. రేకల భిక్షం, దాసరి సజయ్ కుమార్, ముడుసు నరేందర్, కత్తుల కాన్షీరాం, ముడుసు శంకర్, సభ్యులు ముడుసు భిక్షపతి, ముడుసు రామలింగయ్య, రాజు, గుల్లి నరేశ్, క్రాంతికుమార్, చింతపల్లి రాంబాబు పాల్గొన్నారు.

దామరచర్లలో అంబేద్కర్ విగ్రహానికి నాయకుల నివాళులు

నార్కట్‌పల్లి : మండలంలోని గోపలాయపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్, గోసుల సుదర్శన్, గోసుల చిన్న భద్రాచలం, అల్లె సారయ్య, గోవర్ధన్, రమేశ్, గట్టు, లింగయ్య, ప్రశాంత్, గణేశ్ పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలో నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, నాయకులు పోకల దేవదాసు, జడల చినమల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్దకాపర్తిలో జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, వట్టిమర్తిలో ఆసరా స్వచ్ఛందద సేవ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ, వలిగొండ పరమేశ్, నూనె శివ, పెద్దకాపర్తిలో చేకూరి గణేశ్, ఏర్పుల రాకేశ్, మాచర్ల యాదగిరి పాల్గొన్నారు.

హాలియా : హాలియాలో వివిధ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, గౌని రాజారమేశ్, చింతల చంద్రారెడ్డి, నామని సుధాకర్, నర్సింహ, గడుసు సైదీష్, సైదులు, రమణయ్య, పాండునాయక్, తదితరులున్నారు.

చండూరు : మండల పరిధిలోని గుండ్రపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి నాయకులు మాలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, బీజేపీ మండల అధ్యక్షులు ముదిగొండ అంజనేయులు, తెలంగాణ ఉద్యమకారులు కళ్లెం సురేందర్‌రెడ్డి, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మాల్ : చింతపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

నల్లగొండ రూరల్ : జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ఎదుట మాదిగ జేఏసీ, దళిత సంఘాల అధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. మహనీయుల ఆశయ సాధన సమితి గౌరవ అధ్యక్షుడు బొర్ర సుధాకర్, దున్న యాదగిరి, మాతంగి సత్యనారాయణ, బి.శ్రీరాములు, కార్యనిర్వాహక అధ్యక్షులు కత్తుల తులసీదాస్, కత్తుల జగన్, సంహిత రాణి, రాజు, గోలి సైదులు, లింగమయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, బకరం శ్రీను, శ్రీశైలం పాల్గొన్నారు.

కేతేపల్లి : మండల పరిధిలోని తుంగతుర్తిలో జరిగిన వేడుకల్లో నాయకులు కీర్తి వెంకన్న గౌడ్, ఎస్.వెంకట్‌రెడ్డి, ఎం.భిక్షం, డి.జనార్దన్ రెడ్డి, ఎం.లక్ష్మారెడ్డి, సీహెచ్.సైదులు, కె.నాగయ్య, పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : నల్లగొండ ఆర్టీసీ డిపోలో అంబేద్కర్ చిత్రపటానికి డీఎం శ్రీనాథ్ పూలమాల వేసి నివాళర్పించారు. రీజియన్ కమిటీ అధ్యక్షులు లింగానాయక్, కార్యదర్శి రమేశ్, శ్యాంసుందర్, శంకరమ్మ, నరేందర్, పాండయ్య ఉన్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంఈఓ రవినాయక్, ఎంపీఓ సుధీర్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీహెచ్‌సీలో వైద్యుడు రమావత్ శంకర్ నివాళులర్పించారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి అందుగుల ఎల్లయ్య, మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, గడ్డం శ్రీరాములు, రమావత్ రవినాయక్, పంది శ్రీను, బొడిగె శంకర్‌గౌడ్, వస్కుల శ్రీను, ఎస్‌కే ఖబీర్, పాల్గొన్నారు.

నిడమనూరులో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రేపు నల్లగొండలో యునాని వైద్య శిబిరం

వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నల్లగొండ రూరల్, డిసెంబర్ 6 : నల్లగొండ పట్టణంలోని స్టార్ ఫంక్షన్ హాల్ సమీపంలో గల నేషనల్ కూలర్స్, వాటర్ ప్లాంట్‌లో ఈ నెల 8న ఉచిత యునాని వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు శ్రీ సత్యసాయి ధ్యాన మండలి యోగా గురూజీ రాపోలు వెంకటేశ్వర్లు, యునాని వైద్య శిబిరం ఇన్‌చార్జి డాక్టర్ ఎ. ఖాన్ తెలిపారు. వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం బీజేపీ కార్యాలయ ఆవరణలో యోగా సాధకులతో కలిసి ఆవిష్కరించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు హైదరాబాద్ నుంచి వచ్చే ప్రత్యేక యునాని డాక్టర్లు, హిజామా స్పెషలిస్టులు వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. యోగా సాధకులు షరీఫ్, సింగం ప్రవీణ్, లక్ష్మారెడ్డి, చొక్కరాపు వెంకన్న, రాము, కిశోర్, రాజీవ్, సత్తయ్య, భజరంగ్ ప్రసాద్,రమేశ్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కొండమల్లేపల్లి, డిసెంబర్ 6 : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఎస్ఐ రాంమ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర, గుడిపల్లి మండలాల నుంచి అక్రమంగా తరలిస్తున్న 32 బస్తాలు (16 క్వింటాళ్లు) రేషన్ బియ్యాన్ని మండలంలోని పెండ్లిపాకల ఎక్స్ రోడ్డు వద్ద పట్టుకున్నారు. రమావత్ రాముపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

'బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి'

వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యదర్శి నీరజకు వినతిపత్రం అందజేస్తున్న లింగంగౌడ్

మిర్యాలగూడ, డిసెంబర్ 6 : బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ శుక్రవారం ఢిల్లీలోని వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యదర్శి నీరజకు వినతిపత్రం అందజేశారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని కోరినట్లు తెలిపారు. బీసీ ప్రధానిగా ఉన్న బీసీలకు ఎలాంటి ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని పేర్కొన్నారు. ఈడిగ శ్రీనివాస్, నరసింహ తదితరులు ఉన్నారు

సంక్షేమంలో తెలంగాణను అగ్రభాగంలో నిలుపుతాం

- వానకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి
- మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొన్నం

బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ప్రారంభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు ఉత్తమ్, పొన్నం, కోమటిరెడ్డి, ఎమ్మెల్యే వీరేశం

మిర్యాలగూడ, డిసెంబర్ 6: దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణను సంక్షేమంలో అగ్రభాగాన నిలుపుతామని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బాదలాపురంలో గల సూర్యతేజ రైస్ మిల్లులో రూ.4కోట్లతో అధునాతన సాంకేతిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన సైలోను శుక్రవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ ఏడాది వానకాలంలో ఎన్నడూ లేని విధంగా ఏపీ, పంజాబ్, హర్యానా రాష్ట్రాల కంటే అత్యధికంగా 47లక్షల మంది రైతులు 66.07లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారని, 153లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్, డిండి ప్రాజెక్టు, మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఐదు లిఫ్టులు, నల్లగొండలోని బ్రాహ్మణ వెల్లెంల, నక్కలగండి, పిలాయిపల్లి, ధర్మారెడ్డికాల్వ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు.

యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ఏర్పాట్ల పరిశీలన

దామరచర్ల : మండలంలోని యాదాద్రి పవర్ ప్లాంట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నందున మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వైటీపీఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రేవంత్‌రెడ్డి యాదాద్రి పవర్ ప్లాంటులో యూనిట్‌ను ప్రారంభించి 800 మెగావాట్ల విద్యుత్‌ను జాతికి అంకితం చేస్తారన్నారు.

బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు వద్ద..

నార్కట్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున ఏర్పాట్లను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసి పరిశీలించారు.

ఎన్‌జీ కళాశాలలో సభ ఏర్పాట్లు

నీలగిరి : జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన అనంతరం నల్లగొండలోని ఎన్‌జీ కళాశాలలో నిర్వహించనున్న సభ కోసం శుక్రవారం ఏర్పాట్లను మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొన్నం పరిశీలించారు. మంత్రుల వెంట ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టుల సీఈ అజయ్‌కుమార్, సీఈ శ్రీనివాస్‌రెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, ఎస్ఈ సమ్మయ్య, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంప నాగేందర్, ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, కార్యదర్శి రేపాల మధుసూదన్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య, జెయిని మురళి, పైడిమర్రి రంగనాథ్, రాయిని శ్రీనివాస్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

నిరసన తెలుపుతున్న జర్పుల లోక్యానాయక్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

చందంపేట, డిసెంబర్ 6 : మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుల అరెస్టు అప్రజాస్వామికమని మాజీ సర్పంచుల గిరిజన ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జర్పుల లోక్యానాయక్ అన్నారు. చందంపేట మండల కేంద్రంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులకు పాల్పడడం సబబు కాదన్నారు. అనంతరం పోలీసులు జోక్యం చేసుకొని వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీ ఎంపీటీసీ సునీతాబాలవర్ధిరాజు, గోసుల శివ, శ్రీశైలంయాదవ్, బలరాం తదితరులున్నారు.

సీఎం పర్యటన నేపథ్యంలో బీఆర్‌ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

అరెస్ట్ చేయడంతో పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

మునుగోడు, డిసెంబర్6 : నల్లగొండ జిల్లాలో శనివారం రేవంత్‌రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం మండలంలో ముందుస్తుగా బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల అక్రమ అరెస్టులపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాపాలన అంటే ఇదేనా అని ప్రశ్నిస్తున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి నల్లగొండ ఐటీ హబ్‌ను పున:ప్రారంభించాలి

- బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగార్జున

ఐటీ టవర్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున

నల్లగొండ రూరల్, డిసెంబర్ 6 : జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నల్లగొండలోని ఐటీ హబ్‌ను వెంటనే పున:ప్రారంభించాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున డిమాండ్ చేశారు. ఐటీ హబ్ ఎదుట శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఐటీ హబ్‌ను గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించి దాదాపు 2 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐటీ హబ్ ను పట్టించుకోకుండా మూతపడే పరిస్థితిని తీసుకొచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా జిల్లా అభివృద్ధికి రూపాయి కూడా నిధులు తీసుకురాకుండా జిల్లా పర్యటన ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా, డిశంబర్ 6 : మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన.. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శుక్రవారం సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరం నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 4,272 సంఘాలకు రూ.191.41 కోట్లు టార్గెట్‌గా గుర్తించగా శుక్రవారం 1105 సంఘాలకు 132.72 కోట్లు రుణాలుగా ఇప్పించామని చెప్పారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సలహాదారుడు యడవల్లి నరేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ అంగోతు లచ్చిరాంనాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ కాంసానిచంద్రశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేశ్, డీఆర్‌డీఏ ఆర్ఎం శ్రీలేఖ, ఏపీఎంలు కళావతి, లలిత, లక్ష్మీనారాయణ, నర్సింహ, యాదయ్య పాల్గొన్నారు.

హాలియాలో సీజ్ చేసిన వాహనాలకు నేడు వేలం

హాలియా, డిశంబర్ 6 : హాలియా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలకు శనివారం ఉదయం 11 గంటలకు నల్లగొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించనున్నట్లు హాలియా ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 11 గంటల లోపు హాలియాలో ఉన్న ఎక్సైజ్ కార్యాలయానికి వచ్చి రూ.5000 డిపాజిట్ చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. వేలం పాటలో వాహనం కొనుగోలు చేయలేకపోతే తిరిగి వారి డిపాజిట్ వారికి తిరిగి ఇస్తారని తెలిపారు.

మద్యం మత్తులో ఆటో ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

కట్టంగూర్, డిసెంబర్ 6 : మద్యం మత్తు.. ఆపై అతివేగం.. ఓ కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది. పింఛన్ డబ్బుల కోసం వచ్చిన వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఈ సంఘటన కట్టంగూర్ మండలం కల్మెర గ్రామంలో శుక్రవారం చోటు చేసుకొంది. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కట్ట మల్లయ్య(65) కొంత కాలంగా హైదరాబాద్‌లో కుమారుడి వద్ద ఉంటూ గురువారం పింఛన్ డబ్బుల కోసం గ్రామానికి వచ్చాడు. శుక్రవారం ఉదయం గ్రామశివారులో ఉన్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో కట్టంగూర్ నుంచి పందనపల్లి వైపు వెళ్తున్న ఆటో డ్రైవర్ ఎస్.పాపయ్య మద్యం మత్తులో ఉండి అతివేగంగా నడుపుతూ ఢీకొట్టాడు. ప్రమాదంలో మల్లయ్యకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుమారుడు నగేశ్ ఫిర్యాదు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు.